హైదరాబాద్ వార్త

సందర్శకులను ఆకట్టుకుంటున్న నుమాయిష్

ప్రభాతవార్త, అబిడ్స్ ప్రతినిధి: విద్యుత్ కాంతుల వెలుగు జిలుగులు.. కళ్లు చెదిరే ఇంటీరియర్ డెకరేషన్.. భారీ పరిశ్రమలుమొదలుకొనికుటీర పరిశ్రమల్లో తయారైన ఉత్పత్తుల ప్రదర్శన.. ప్రత్యేక ఆకర్షణగా నిలిచే హస్తకళా రూపాలు..అలరించే చుక్‌చుక్ రైలు.. గాలిలో తేలిపోయే అనుభూతిని కలిగించే రంగుల రాట్నం.. నోరూరించే తినుబండారాలు.. తదితర అన్ని హంగులతో నడుస్తున్న 'నుమాయిష్'సందర్శకులను విశేషంగా అలరిస్తోంది. 82వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన'లో సందర్శకులను ఎంతో ఆకట్టుకుంటుంది. నగర ఖ్యాతిని విదేశాలకు సైతం వ్యాప్తి చేస్తుంది. ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చే సందర్శకులు ఎగ్జిబిషన్‌ను తిలకించి ఆనందాన్ని పొందుతున్నారు.ప్రపంచమే ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిన నేటి తరుణంలో 82వ నుమాయిష్ ప్రదర్శన సందర్శకులను అమితంగా ఆకట్టుకోవడంతో పాటు నేటికి ప్రజల్లో నేటికి ఏమాత్రం ఆదరణ తగ్గలేదు. చిన్నా పెద్ద అనే తారతమ్యం వయో బేధం లేకుండా అందరు కలిసి కట్టుగా కుటుంబ సమేతంగా సందర్శించడం జరుగుతుంది. ప్రైవేట్ సంస్థలతోపాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన స్టాళ్లు కూడా ఎంతో వినియోగదారులను ఆదరణను చూరగొంటున్నాయి. డ్వాక్రా మహిళలకు కూడా ఎగ్జిబిషన్‌లో స్థానం కల్పించారు. పేరొందిన బ్యాంక్‌లు, వివిధ ప్రభుత్వశాఖలుపేరొందిన కార్పొరేట్ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నాయినెలకొల్పిన స్టాళ్లలో తమ సరికొత్త ఉత్పత్తులను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచారు. పేరొందిన ఎలక్ట్రానిక్స్ స్టాళ్లతోపాటు కొనుగోలుదారులకు ఎంతో వెసులుబాటు కల్పిస్తున్నారు. మరి కొన్ని సంస్థలు ప్రత్యేకంగా పలు ఉత్పత్తుల కొనుగోలుపై డిస్కౌంట్ రేట్ల ద్వారా అమ్మకాలు చేస్తున్నారు. అలంకరణ సామాగ్రి,ఇంటీ రియర్, ఆర్టికల్స్, వస్త్రాలు, క్రాకరీ ఉత్పత్తులు, కార్పెట్లు, చద్దర్లు, దుప్పట్లు, తినుబండారాలు, పచ్చళ్లు, తదితరాలు ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి. మహిళలే మెచ్చ హైదారబాదీగాజులు, పట్టుచీరలు, కాలానుగుణంగా వస్తున్న సరికొత్తడిజైన్లతో కూడిన యువతులు దుస్తులు, పిల్లలు, మెచ్చే రెడీమేడ్ దుస్తులు, వైరైటి ఆలంకరణ సామాగ్రి అన్ని వయస్సుల వారిని ఆకర్షించే వస్త్రాలు, మహిళలు పిల్లలను ఆకట్టుకునేందుకుగాను ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

చుక్ చుక్ రైలు.. రంగుల రాట్నం.. అన్ని వయస్సుల వారిని గత నలభైరెండు రోజులుగా నుమాయిష్‌లో చుక్‌చుక్ రైల్,జెయింట్ వీల్ రంగుల రాట్నం,షిప్ వీల్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తు న్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు అందరినీ అలరిస్తూ ఎగ్జిబిషన్‌నుపూర్తిగా చుట్టు వచ్చే బుల్లి రైల్,ఆకాశాయనం చేసిన అనుభూతిని కలిగించే రంగుల రాట్నాలు వయో భేదం లేకుండగా అందరి ఆదరణను చూరగొంటున్నాయి. ఎంచక్కా ఎగ్జిబిషన్ అంతా నిమిషాలలో చుట్టి వచ్చేందుకుగాను వీలు కలిగిం చిన చుక్‌చుక్ రైల్ ఎక్కాలని సందర్శకులను ఉత్సాహం చూపుతున్నారు. నుమాయిష్ ప్రారంభమై 11 రోజులకు లక్షపైగా సందర్శకులు ఎగ్జిబిషన్‌ను తిలకించినట్లు ఉపాధ్యక్షులు ఆశ్విన్‌మార్గం తెలిపారు. బుధవారం నగర పోలీస్ విభాగంలో ఆధ్వర్యంలో ప్రతియేటా ఏర్పాటు చేసే ట్రాఫిక్ పోలీస్ స్టాల్,భరోసా సెంటర్‌ను నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్, ట్రాఫిక్ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు కమిషనర్లు విక్రమ్, విశ్వప్రసాద్, ఎ.ఆర్.శ్రీనివాస్ పోలీసు అధికారులు,సోసైటి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి నిహారికా

డివిజన్‌లో మంచినీరు సక్రమంగా అందేలా చర్యలు

డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, జనవరి 11 ప్రభాత వార్త: తార్నాక డివిజన్ లోని అన్ని ప్రాంతాల్లో మంచినీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నా మని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం తార్నాక హనుమాన్‌నగర్‌లో జలమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రోటోకాల్ భద్రత బృందం వాహనాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మోతె శోభన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. బృందం పనితీరును వారు అడిగి తెలుసుకు న్నారు. దీని ద్వార అక్రమ కనెక్షన్ సరఫరా చేసుకుంటున్న సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాన్ని ఏర్పాటు చేసి మంచినీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని వారు పేర్కొన్నారు.

డివిజన్‌లో జలమండలి ప్రోటోకాల్ భద్రత వాహనాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

కార్వాన్‌లో ముగ్గుల పోటీలు

మెహిదీపట్నం, జనవరి 11 ప్రభాత వార్త: సంక్రాంతి పండుగలను పురస్కరిం చుకొని బుధవారం కార్వాన్ మార్కెండయ భవనంలో పద్మశాలి యువ జన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రంగులతో కూడిన ముగ్గులను వేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, బీజేపీ కార్వాన్ డివిజన్ నాయకులు కట్ల అశోక్ పాల్గొని మహిళలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కార్వాన్ పద్మశాలి సంఘం ప్రతినిధులు సుప్పల హరిధాస్, చెన్న చెంద్రయ్య, నర్సింగ్‌రావు, మోహన్, అంబటి సంతోష్, గంజి రఘు, దయానంద్, సాయితేజ, మహిళా సంఘం అధ్యక్షురాలు కోకుంట్ల కల్పన, విజయ, మహిళలు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

సికింద్రాబాద్.. సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్క రించుకొని బీజేపీ ఆధ్వర్యంలో సీతాఫల్ మండి బీదలబస్తీ గ్రౌండ్‌లో రంగోలి (ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ హాజరయ్యారు. రంగోలిలో స్థానిక మహిళలే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి పెద్దయెత్తున పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించేందుకే మనబస్తీ - మనబడి

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు

3 నెలల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: తెలంగాణలో విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచడానికి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యనందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మనబస్తీ మనబడి కార్యక్రమానికి ప్రారంభించిందని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. బుధవారం కాచిగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన మనబస్తీ - మనబడి అనే కార్యక్రమం అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. హైదరాబాద్ జిల్లాలో 690 పాఠశాలల్లో గుర్తించిన పనులను 3నెలల్లో నూరుశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి ఉంచారన్నారు. ఆపాఠశాలల్లో కరెంట్, ఫర్నీచర్, పెయింటింగ్, వంటశాల, టాయిలెట్లు, త్రాగునీరు వంటి సౌకర్యాలు ఉండేవిధంగా చర్యలు తీసుకో వాలన్నారు. వచ్చే సంవత్సరం వరకు పాఠశాలల్లో అన్ని పనులు పూర్తై అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపించేలా ప్రభుత్వం పాఠశాలలను ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలు తమ పిల్లలకు ఉన్నత చదువులు అందించాలని కోరుకుంటారు. వారికి ప్రభుత్వ పాఠశాలలే గమ్యాలు కావాలని మంత్రి అన్నారు. ప్రతిప్రభుత్వ పాఠశాల్లో గ్రీనరీ, భోజనశాల, డిజిటల్, కాంపౌండ్ వాల్స్‌వంటి మౌళిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతిపాఠశాలలో హరితహారం కార్యక్రమంలో మొక్కలను పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పరిసర ప్రాంతాలకు చెత్తకుండీలు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో అవసరమైన మేరకు అదనపు గదులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, ఎంఎల్‌సి సురభి వాణిదేవి, ఎంఎల్‌ఏలు దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, సుధీర్‌రెడ్డి, కౌసర్ మొహినోద్దీన్, టిఎస్‌ఈడబ్లూఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేశ్‌కుమార్, జిల్లా కలెక్టర్ ఆమోయ్‌కుమార్, విద్యాధికారి రోహిని, జలమండలి ఎండి దానకిశోర్ పాల్గొన్నారు.

కాచిగూడ ప్రభుత్వ పాఠశాలలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి తలసాని, మేయర్ విజయలక్ష్మీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ అవార్డు మానక్ ప్రదర్శనకు ఎంపికైన నగర విద్యార్థులు

చార్మినార్, జనవరి 11 ప్రభాతవార్త : నిర్మల్ జిల్లా, కొండాపూర్‌లోని సెయింట్ థామస్ హైస్కూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ జ్ఞాని క గణిత పర్యావరణ మరియు ఇన్‌స్పైర్ అవార్డు మానక్ (2023) ప్రదర్శనలో పాల్గొన్న హైదరాబాద్ బేగంపేట్‌లోని దేవనార్ అంధుల పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఏరువా నాగరాజు, సికింద్రాబాద్‌లోని సెయింట్ ఫ్రాన్సీస్ హైస్కూల్ విద్యార్థినీ జరా అఫీనాలు జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ అవార్డు మానక్ ప్రదర్శనకు ఎంపిక అయ్యారని హైదరాబాద్ జిల్లా సైన్సు అధికారి సి.ధర్మేందరావు తెలిపారు.దేవనార్ అంధుల పాఠశాలలో చదువుచున్న ఏరువ నాగరాజు సేఫ్ లాకింగ్ అన్‌లాకింగ్ సిస్టమ్ ఆఫ్ ఇన్‌సైడ్ మెయిన్ ఎంట్రన్స్ రోడ్ బై విజూవల్ ఛాలెంజడ్ ఫ్రమ్ అవుట్ సైడ్ అనే ప్రాజెక్టు,సెయింట్ ఫ్రాన్సీస్ స్కూల్ విద్యార్థినీ జరా అఫినా క్లిక్ పిప్పర్ పెన్ ప్రాజెక్టును రూపొందిచారని ఆయన తెలియజేశారు.త్వరలో ఢిల్లీలో జరగనున్న జాతీన స్థాయి ఇన్‌స్పైర్ అవార్డు మానక్ ప్రదర్శనలో ఈ ఇద్దరు విద్యార్థులు పాల్గొననున్నారని తెలిపారు. కేరళలలో జరగనున్న సౌత్ ఇండియా సైన్సు ప్రదర్శనకు హైదరాబాద్ సైదాబాద్ సరస్వతి శిశుమందిరం హైస్కూల్‌కు చెందిన 9వతరగతి విద్యార్థి యశ్వంత్ ఎంపికయ్యారని ధర్మేందర్‌రావు తెలియజేశారు.

విద్యార్థి నాగరాజుకు మెమోంటోను ప్రధానం చేస్తున్న అటవీ పర్యావరణ శాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

రిటైర్డ్ ఉద్యోగి హత్య కేసులో ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

మలక్‌పేట, జనవరి 11 ప్రభాతవార్త : మూసారాంబాగ్‌లో జరిగిన రిటైర్డ్ ఉద్యోగి హత్య కేసులో మలక్‌పేట పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ కనపరాజు శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... మూసారంబాగ్ అంబర్‌పేట రోడ్డులో ఉన్న జ్ఞానదీప్ టవర్స్‌లోని ఎఫ్- బ్లాక్‌లో 102 ఫ్లాట్‌లో మహమ్మద్ జాఫర్(63) కుటుంబంతో కలిసి నివానం ఉంటున్నాడు. ఇతనికి ఇద్దరు భార్యలు. పెద్ద భార్యకు ఇద్దరు పిల్లలు తరువాత ఆమెలో విడాకులు తీసుకు న్నాడు. చిన్న భార్య షబానా బేగంకు ఏడుగురు సంతానం. వీరి కుమార్తె సమ్రీన్ బేగంతో 2020లో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం, మోతిగన్‌పూర్ నివాసి మహమ్మద్ అలీ (30)తో వివా హం జరిపించారు. బండ్లగూడ గౌస్‌నగర్‌లో ఇద్దరు కాపురం పెట్టారు. అలీకి అతని భార్య, అత్తమా మలకు మధ్య గొడవలు జరిగాయి. ఈ విష యమై పలుమార్లు పోలీసులను ఆశయించినా వివాదం సద్దుమణగలేదు. అలీ రెండు మార్లు జైలు కూడా వెళ్లి వచ్చాడు. అలీ రెండు నెలల క్రితం గౌస్‌నగర్ నుంచి అంబర్‌పేట దుర్గానగర్‌కు మూకాం మార్చాడు. అత్త మామలు అతనితో మళ్లి గొడవపడి కొట్టారు. భార్య కూడా వైవాహిక జీవితానికి దూరంగా ఉంటుంది. దీంతో వారిపై పగ పెంచుకున్న అలీ తీవ్రమైన హెచ్చరికలతో బామమరిదిని బెదిరించడానికి ప్లాన్ వేసుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా ఫరూఖ్ నగర్, షాద్‌నగర్ రతన్ కాలనీకి చెందిన తన స్నేహితుడైన షేక్ అర్షద్ (19)తో కలిసి పథకం ప్రకారం ఈ నెల 9వ తేదిన హైద్రాబాద్ వచ్చి జ్ఞానదీప్ టవర్స్ అపార్ట్‌మెంట్ దగ్గర వేచి ఉన్నారు. కాని అతని బావమరిది బయటికి రాలేదు. కొంత సమయం తర్వాత మామ జాఫర్ బయటికి వచ్చాడు. హోండా యాక్టివాపై తన కొడుకుతో ఇంటినుండి బయలుదేరి మూసారాంబాగ్ చౌరస్తా మహమ్మదీయ మసీద్ లైన్‌లో తన వాహనం ఆపి బొంబాయిలో ఉన్న తన కొడుకుతో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. ఇంతలో బైక్ పై అతనిని వెంబడించిన అలీ తన వద్ద ఉన్న కత్తితో కడుపులో పొడిచి అక్కడినుండి పరారయ్యారు. రక్తంతో సందులో నుంచి మెయిన్ రోడ్డువైపు వస్తుండగా కారులో వెళుతున్న యువకుడు గమనించి యశోద ఆసుపత్రికి తరలించాడు. జాఫర్ కొడుకుతో ఫోన్ మాట్లాడుతున్నప్పుడు మార్ దీయా అనే సరికి ప్రమాదం జరిగి ఉంటుందని భావించి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం అందించాడు. కుటుంబ సభ్యులు ఇద్దరు అనుపత్రికి చేరుకు న్నారు. ఈ క్రమంలో అందరూ తొలుత ప్రమాదంగా భావించారు. గాయాలతో ఉన్న జాఫర్‌ను వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని ఒంటిపై కత్తిపోట్లు ఉన్నట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుని కుమారుడు జబ్బార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసి ఫుటేజీల ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నిజం అంగీకరించారు. ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

హత్యచేసి తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు అరెస్టు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తర మండలం డిసిపి చందన దీప్తి

అడ్డగుట్ట, జనవరి 11 ప్రభాతవార్త: తాగిన మత్తులో ముగ్గురు వ్యక్తులు ఘర్షణపడి ఓ వ్యక్తిని హత్య చేసిన 24 గంటల వ్యవధిలోనే చేదించింది. నిందితులను అరెస్టు చేసినట్లు ఉత్తర మండలం డిసిపి చందన దీప్తి తెలిపారు. బుధవారం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహంకాలి పోలీస్‌స్టేషన్ పరిధి లోని గ్యాస్ మండి సమీపంలో ఉన్న నిర్మానుశ్య ప్రదేశంలో నార్త్ లాలాగూడకు చెందిన గౌస్ పాషా (22), లోయక్ ట్యాంక్ బండ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ నయూం 22, మహ్మద్ జాకీర్ హుస్సేన్ (23) అనే ముగ్గురు వ్యక్తులు ఈ నెల 8వ తేదీన మద్యం సేవిస్తున్నారు. భూక్య శివాజీ అనే వ్యక్తి ఓ శుభకార్యానికి వెళ్లి అటు నుంచి వసస్తుండగా ఈ ముగ్గురు కలిసి భూక్య శివాజితో గొడవపడ్డారు. పూల దుకాణంలో ఉపయోగించే కత్తితో గౌస్ పాషా శివాజిపై దాడి చేసి ముగ్గురు పారిపోయారు. మద్యం మత్తులో వీరు ఒకరిపై ఒకరు దాడి చేసుకొని గొడవపడే పరిస్థితి ఏర్పడింది. పూల కత్తితో శివాజీ మెడపై, పొత్తి కడుపులో పొడవడంతో రక్తం మడుగులో పడిపోయారు. అతనిపై ఈ ముగ్గురు వ్యక్తులు దాడిచేసి ఓ కారులో పారిపోయారు. తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్న శివాజీ సృహ కోల్పోయి ప్రాణాలు కోల్పోయాడు. కేసు నమోదు చేసుకున్న మహంకాలి పోలీసులు సీసీ కెమరాల పుటేజీ ఆధారాలతో శివాజీపై దాడి చేసి హత్య చేసిన నిందితులను 24 గంటల్లో అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి యోగేశ్ గౌతమ్, మహంకాలి ఏసిపి రమేశ్, ఇన్‌స్పెక్టర్ కావేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సరఫరా చేసిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు..

గుట్టుచప్పుడు కాకుండా పాన్‌షాప్‌లో నుంచి గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను మార్కెట్ పోలీసులు అరెస్టు చేసి వారు నుంచి 185 గ్రాముల గంజా యిని స్వాధీనం చేసినట్లు ఉత్తర మండలం డిసిపి చందన దీప్తి తెలిపారు. దుల్‌పేట్ ప్రాంతానికి చెందిన సూరి అనే వ్యక్తి మోండా మార్కెట్‌లోని సజ్జన్‌లాల్ స్ట్రీట్‌లో పాన్‌షాప్ నిర్వహిస్తున్న నూర్ నబీషేక్‌కు గంజాయి సరఫరా చేస్తున్నాడు. పాన్‌షాప్ నిర్వాహకుడు అవసరమైన వారికి గంజాయి సరఫరా చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న మార్కెట్ పోలీసులు సూరీని పాన్‌షాప్ నిర్వాహకుడు నూర్‌నబీ షేక్‌లను అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మహంకాలి ఏసిపి రమేశ్, మార్కెట్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న 23 వేల పిఈటి పోస్టులు భర్తీ చేయాలి

లేని పక్షంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తాం : ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని తక్షణమే 23 వేల పిఈటి పోస్టులు భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాది మంది నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయులతో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ పిఇటి నిరుద్యోగ సంఘం ఛైర్మన్ సైదులుగౌడ్ ఆధ్వర్యంలో వందలాది మంది పిఈటిలు బుధవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయాన్ని ముట్టడించిన సందర్భంగా ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యాయామ విద్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లనే ఒలంపిక్ గేమ్స్‌లలో మన దేశానికి ఒక స్వర్ణ పతాకం కూడా లభించలేదని ప్రపంచంలో భారతదేశంకు ఒక స్వర్ణపతాకం కూడా రాకపోవడం అవమానకరమన్నారు. కొరియా, జపాన్, జర్మనీ, ఇంగ్లాండ్ లాంటి చిన్న, చిన్న దేశాలు పదుల సంఖ్యలో స్వర్ణ పతకాలు సాధిస్తుంటే ప్రపంచలోనే గొప్పగా ఉన్న మనదేశం ఒక స్వర్ణ పతాకం సాధించకపోవడం సిగ్గు చేటన్నారు. వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడంతో సమాజం మీద ప్రత్యక్షంగా, పరోక్షంగా తీవ్ర దుష్పరిణామాలు ఏర్పడుతున్నాయన్నా రు. పాఠశాల స్థాయిలో వ్యాయామ విద్య లేకపోవడంతో చిన్న వయసులోనే 25 సంవత్సరాలకు డయాబెటిక్, 30 సంవత్సరాలకు బిపి, 35 ఏళ్ళకు హార్ట్ ఏటాక్ వస్తున్నాయని, విద్యార్థులకు ఆరోగ్యం మంచిగా ఉంటేనే విద్యలో రాణించగలుగుతారని ఆయన వివరించారు. పాఠశాలలో గేమ్స్, స్పోర్ట్, క్రమం తప్పకుండా ఉండాలని, కరోనా తరువాత ప్రభుత్వం వ్యాయామ విద్యకు ప్రాధాన్యత గుర్తించపోవడం సిగ్గుచేటని విమర్శించారు. వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల భర్తీని ఉద్యోగాలు ఇస్తున్నామనే కోణంలో చూడరాదని జాతీ ఆరోగ్యం, ప్రజలకు మంచి ఫిజికల్ ఫిటినేస్ ఇస్తున్నామనే కోణంలో చూడాలని ఆయన సూచించారు.ఈ ముట్టడి కార్యక్రమంలో సంఘం ఛైర్మన్ సైదులుగౌడ్, జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్ పాల్గొన్నారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం పిఈటిల ముట్టడిలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

వారం రోజుల్లో నూతన భవన పోలీసుస్టేషన్లు: కోలేటి

కంటోన్మెంట్, జనవరి 11 ప్రభాతవార్త: రాష్ట్రంలో శాంతి భద్రతల నిర్వాహణపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టికి సారించాలని, అందు వల్ల దేశంలో తెలంగాణ పోలీస్ శాఖకు ప్రతే్యక విశిష్ట స్థానం వచ్చిందని రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త తెలిపారు. బుధవారం ఆయన బోయిన్‌పల్లి చౌరస్తాలో నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కోలేటి మాట్లాడుతూ జంటనగరాల్లో 19 నూతన పోలీస్‌స్టేషన్ భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. వాటిలో కొన్ని పోలీస్ స్టేషన్ల నూతన భవనాలను వారం రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర మండలం అదనపు డిసిపి యోగేశ్ గౌతమ్, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ రవికు మార్, డిఐ శ్రీనివాస్, ఎస్ఐలు యుగంధర్, రాజు, నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి నూతన పోలీస్‌స్టేషన్ నూతన భవనాన్ని పరిశీలిస్తున్న కోలేటి దామోదర్, సిఐ రవికుమార్

బిజెపితోనే అభివృద్ధి సాధ్యం : మాజీ ఎమ్మెల్యే మర్రి

బేగంపేట జనవరి 11, ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని డీ.వీ.కాలనీ వాసులు మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధరరెడ్డి సమక్షంలో భాజపాలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎన్‌డి ఎమ్‌ఏ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, భాజపా నాయకులు మర్రిశశిధరరెడ్డి మాట్లాడుతూ దేశంలో భాజపాతోనే సాధ్య మవుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని బలోపేతం చేస్తున్న విధానాలు, దేశాభివృద్ధికి చేపట్టిన చర్యలు తమను ఆకర్షించాయని గతంలో సనత్‌నగర్ ఎమ్మెల్యేగా ఉన్న మర్రి శశిధరరెడ్డి ఆధ్వర్యంలో భాజపా ను బలోపేతం చేసుందుకు నూతన ఉత్సా హంతో పనిచేస్తామని, అందుకే తాము మర్రి సమక్షంలో భాజపాలో చేరుతున్నా మన్నారు. భాజపా లో చేరిన వారిలో భజరంగ్ లాల్ శర్మ, బద్రి విశాల్, మంత్రి రాజీవ్, హరీష్‌దేశాయ్, నవీన్‌షాలతో పాటు రాంగోపాల్‌పేట భాజపా నాయకులు దయానంద్ పాల్గొన్నారు.

సమక్షంలో బిజెపిలో చేరిన డివికాలనీ వాసులు

కృష్ణానదీ జలాల్లో న్యాయమైన వాటా సాధనకై పోరాటం

ప్రొఫెసర్ కోదండరామ్

చిక్కడపల్లి, జనవరి 11 ప్రభాతవార్త: కృష్ణానదీ జలాల్లో న్యాయమైన వాటా సాధనకై పోరుడుదాం పేరుతో తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ చేపట్టిన దీక్షకు ఆ పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్ సంఘీభావం ప్రకటించారు. బుధవారం దీక్ష చేపడుతున్న ప్రాంతానికి వెళ్లి కోదండరామ్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బత్తుల రామ్‌చందర్, గాంధీనగర్, కవాడీగూడ డివిజన్ కన్వీనర్‌లు గుండెల్లి రవీందర్‌యాదవ్, రవీందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. కృష్ణానదిలో తెలంగాణ వాటా తేల్చాలని, కృష్ణా పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని, కృష్ణాగోదావరి నదుల

వణికిస్తున్న చలి

ఖైరతాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: శీతాకాలంలో మరోవైపు ఇటీవల కాలంగా చలి జనాన్ని గజగజ వణికిస్తుంది. తెల్లవారు జామున, సాయంకాలం, రాత్రి సమయాలలో చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉందని సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో చలి మరింత అధికమైంది. హుస్సేన్ సాగర తీరానికి సమీపంలోలో పలు ప్రాంతాలలోని బస్తీల, కాలనీల ప్రజలు చలికి గజగజ వణికిపోవాల్సి వస్తోందంటు న్నారు. ఇదంతా వాతావరణంలో మార్పులు, అల్పపీడనం, ఈ కారణంగా ఉష్ణోగ్రతలు పడిపోయినందున తీవ్రత అధిక మైందంటున్నారు. చిన్న పిల్లలు, యువతీ యువకులు, కుల వృద్ధులు చలితో ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే రోజు ల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని జనం బెంబేలెత్తుతున్నట్లయింది.

ఒక్క సీసీ కెమరా వంద కానిస్టేబుళ్లతో సమానం : జంపన ప్రతాప్

బోయిన్‌పల్లిలో సీసీ కెమరాలను ప్రారంభిస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, జనవరి 11 ప్రభాతవార్త: నేరస్థులను గుర్తించడంలో సీసీకెమరాలు ఎంతో అవసరమని, అందు వల్ల ఒక్క సీసీ కెమరా వంద కానీస్టేబుళ్లతో సమానమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బిఆర్ఎస్ నాయకుడు అరుణ్ యాదవ్ సహకారంతో 1వ వార్డు కట్టెల మండిలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, అసాంఘీక కార్యక్రమాలు జరిగినప్పుడు నేరస్థులను గుర్తించడంలో సీసీకెమరాలు ఎంతో ఉపయోపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిక్రిష్ణ, టైలర్ శ్రీను, పెరుక మహేందర్, సిరాజ్, మౌలానా, ఫిలోమినా, సరస్వతీ, హన్మంత్, సత్యేందర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఎసంచారపురి కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్‌కు పెయింటింగ్, పార్కుల ఆధునీకరణకు మరమ్మత్తులు చేయించారు.

చీరెకు నిప్పంటుకొని మహిళకు గాయాలు

బేగంపేట జనవరి 11 ప్రభాతవార్త : పూజ చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరెకు నిప్పంటుకుని వృద్ధురాలు తీవ్రంగా గాయపడిన సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట గురుమూర్తి లేన్‌కు చెందిన బాల సుబ్రమణ్యం భార్య విజయలక్ష్మి(72),తన ఇంట్లో పూజ చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరెకు నిప్పంటుకుంది.మంటలు ఒక్కసారిగా ఒళ్లంతా వ్యాపించడంతో 90శాతం ఆమెకు కాలిన గాయాలయ్యాయి. వెంటనే బాధితురాలిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండటంతో ఆమె భర్త బాలసుబ్రమణ్యం మంగళవారం బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఒడ్డె ఓబన్నకు ఎమ్మెల్సీ నివాళి

ఒడ్డె ఓబన్న చిత్రపటానికి నమస్కరిస్తున్న ఎమ్మెల్సీశంభీపూర్ రాజు

దుండిగల్, జనవరి 11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మహాలక్ష్మీ నగర్‌లో బుధవారం నిర్వహించిన ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఒడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, అఖిల భారత వడ్డెరసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తునికి నల్లపోచమ్మకు పూజలు.. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు బుధవారం నర్సాపూర్ నియోజకవర్గం తునికి శ్రీనల్లపోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి కృషి

కంటోన్మెంట్, జనవరి 11 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. బిజెపి మీట్‌యుమెంబర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 7వ వార్డులోని గన్‌రాక్, స్టాప్ క్వార్టర్స్, టీచర్స్‌కాలనీ పరిసర ప్రాంతాల్లో ఆయన ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మహిళా ఉద్యోగులు అన్నిరంగాల్లో ప్రతిభకనబర్చాలి : ప్రకాశ్

అడ్డగుట్ట, జనవరి 11 ప్రభాతవార్త: మహిళా ఉద్యోగులు విధి నిర్వాహనతో పాటు ముగ్గుల పోటీల్లో ప్రతిభకనబర్చడం అభినందనీయమని జిహెచ్ఎంసి బి.ఎం.ఇ.యు (శంకరన్న), గుర్తింపు పొందిన జోనల్ అధ్యక్షులు కె.ప్రకాశ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఇ.నర్సింగ్‌రావ్, అక్రమ్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్‌లు తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బి.ఎం.ఇ.యు ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ముగ్గుల పోటీలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపొందిన విజేతలకు త్వరలో బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీధర్, లక్ష్మినారాయణ, షేక్ జహింగీర్, సాయిబాబా, పాండు, సుధాకర్,పోచాలు, శ్రీరాములు, మహిళా విభాగం కార్యదర్శి ఉర్మిల తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా 'శ్రీనివాసకల్యాణం' మహోత్సవం

కల్యాణోత్సవాన్ని నిర్వస్తున్న దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 11 ప్రభాతవార్త: భక్తులు తిలకిస్తుండగా, వేదపండితుల వేదఘోష మధ్య చిక్కడపల్లి వాసవీ మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'శ్రీనివాసకల్యాణం' మహోత్సవం కన్నులపండువగా సాగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అలంకార మండపంపై దేవదేవరులను ప్రతిష్టింపచేసిన అనంతరం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీరాం విజయలక్ష్మి, గోలి మాలతి, కోశాధికారి వసంత, వ్యవస్థాపక అధ్యక్షురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర మహామంత్ర పీఠం తిరుమల శ్రీవారికి సమర్పించిన 111 కళ్యాణాలలో భాగంగా 34వ కళ్యాణం కార్యక్రమం ఇక్కడ జరగడం విశేషం. సంఘం సభ్యులు భక్తితో కోలాటాలు, బాజా, భజంతీలతోమహా మంత్ర పీఠం నుంచి వచ్చే రథానికి స్వాగతం పలికి కలియుగప్రత్యక్షదైవం శ్రీనివాసుడిని ఊరేగిస్తూ ఘనస్వాగతం పలికారు. కళ్యాణం క్రతువులో 108 జంటలు పాల్గొనగా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై కల్యాణోత్సవాన్ని తిలకించారు.

ఈ నెల 13న కూకట్‌పల్లి తూర్పు కమాన్ వద్ద ముగ్గుల పోటీలు

మూసాపేట, జనవరి 11, ప్రభాతవార్త : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశానుసారం సంక్రాంతి పండుగ సందర్భంగా కూకట్‌పల్లి డివిజన్‌లో ఈ నెల 13వ తేదీన కూకట్‌పల్లి తూర్పు కమాన్ వద్ద సాయంత్రం 3గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు కూకట్‌పల్లి నియోజకవర్గం ఎస్సి విభాగం బిఆర్ఎస్ అధ్యక్షులు బొట్టు విష్ణు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలన్నారు. ముగ్గుల పోటీల్లో ప్రధాన విజేతలుగా ముగ్గురిని సెలెక్ట్ చేసి వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. విజేతలుగా నిలిచినవారికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి డివిజన్ కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణల చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

పీఆర్‌నగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీల్లో విజేతలకు భహుమతులు అందజేస్తున్న స్వచ్ఛ భారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు

యూసుఫ్‌గూడ, జనవరి 11, ప్రభాతవార్త : సంక్రాంతి పండు గను పురస్కరించుకుని నియోజకవర్గం స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో పీఆర్ నగర్‌లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు కాలనీలోని అవుత్సాహిక మహిళలు, యువతులు పెద్దఎత్తున పాల్గొన్నారు. రంగురంగుల ముగ్గులను వేయడంతో అందులో ప్రతిభ కనపరిచిన వారిని ఎంపిక చేసి విజేతలకు స్వచ్ఛ భారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాదవరం కాంతారావు, కార్పొరేటర్ మహేందర్, అసెంబ్లీ కన్వినర్ శ్రీకర్‌రావులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా లీగల్ సెల్ సభ్యులు సద్గునారెడ్డి, శోభారాజన్, రేవతి, జ్యోతి, వరలక్ష్మి, కల్పన, నాగరాజు, కిశోర్, సతీష్‌చారి, అనిల్, సాయి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్

పురానాపూల్, జనవరి 11ప్రభాతవార్త: పార్లమెంట్‌సభ్యులు, శాసన సభ్యులు సహకారంతో పురానాపూల్ డివిజన్‌ల్లో కులమతాలకు అతీతకంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు. డివిజన్ పరిధిలో పలు ప్రాంతాలల్లో పార్లమెంట్‌సభ్యులు అసదుద్దీన్ ఓవైసి, శాసనసభ్యులు ముంతాజ్‌ఖాన్ సహకారంతో మంచినీటి,మురుగునీటి పైపులైన్లను ఆధునీకరించడం జరుగుతుందన్నారు.నూతన బిటిరోడ్లు,సిసిరోడ్లు చేపట్టినట్లు వివరించారు.ఈకార్యక్రమంలో అధికారులు,మజ్లీస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఉచితంగా యోగ శిక్షణ

హరిద్వార్‌లో రాందేవ్‌బాబాతో సత్తయ్య

సైఫాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రాణాయయ, యోగపై ఉచితంగా శిక్షణ ఇస్తామని పతాంజలి భారత స్వాభి మాన్ ట్రస్ట్ సినీయర్ యోగ ప్రచారకుడు సత్తయ్య తెలిపారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో గల స్వామి రాందేవ్‌బాబా ఆశ్రమాల్లో ఈ శిక్షణా కార్యక్రమం కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని యువజనులు, ప్రజలు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యకర్తల సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొన్నానని తెలిపారు.

సుభాష్‌నగర్‌లో ఉచిత వైద్యశిబిరం

కార్పొరేటర్ హేమలతను పరీక్షిస్తున్న వైద్యురాలు

జీడిమెట్ల, జనవరి 11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో బుధవారం మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిభిరాన్ని కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల ఆశ్రద్ధ చేయకూడదని, ఈ ఉచిత వైద్య శిభిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకొని అవసరమైన వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంతేకాకుండా పరీక్షలు చేయించుకున్నవారిలో అవసరమైన వారికి ఉచితంగా చికిత్సను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వనజ్,అంకిత్, మంగ,సత్యవాణి,శిరీష, విజయ్,ప్రభాకర్,తిరుపతి, స్థానికులు పాల్గొన్నారు.

ఎన్ఎంసీ అధికారులతో మేయర్ సమీక్షా సమావేశం

ఇన్‌ఛార్జి కమిషనర్ రామకృష్ణారావును సత్కరిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, జనవరి11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఉన్నత అధికారులతో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై ఉన్నతాధికారులతో చర్చించారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా భాద్యతలు చేపట్టిన రామకృష్ణారావును మేయర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాసాని సుధాకర్ ముదిరాజ్, శ్రీరాములు, సత్యవాణి, ఎన్.ఎం.సీ ఉన్నతాధికారులు ఇన్‌ఛార్జి కమిషనర్ రామకృష్ణారావు, ఎన్.ఎం.సి సిబ్బంది పాల్గొన్నారు.

రూ.59లక్షలతో డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభం

చిక్కడపల్లి, జనవరి 11 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని మాధవరావు లేన్ ప్రాంతంలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణపు పనులకు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ ప్రత్యేకంగా దృష్టిని సారించడంతో మోక్షం లభించింది. ఈ విషయాన్ని ఏకంగా వాటర్‌బోర్డు ఎండి దానకిషోర్ దృష్టికి తీసుకెళ్లడం, ఆదేశాలు రావడంతో మూడు రోజుల్లో పనులు ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ ప్రాంతాన్ని వాటర్‌బోర్డు డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, బిజెపి నగర నేత ఎ.వినయ్‌కుమార్‌తో కలిసి పర్య టించి పరిశీలించారు. డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు కోసం రూ.59లక్షలు మంజూరు అయ్యా యని, పనులు ప్రారంభానికి వివిధ రకాల అవరోధాలు ఏర్పడడంలో ఎండిని కలవాల్సి వచ్చిందన్నారు. కార్పొరేటర్ వెంట బిజెపి నేతలు నవీన్, పాలశ్రీను, సాయి,ప్రశాంత్, నవీన్‌కుమార్, మాధవరావు లేన్ కాలనీవాసులు, కిరాణాషాప్ శ్రీనివాస్, రమేశ్,సంజయ్, బ్రహ్మం, శోభన్‌బాబు, కొలాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిట్టీపార్టీపై పోలీసుల దాడులు.. కేసు నమోదు

పేట్‌బషీరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: ఎలాంటి అనుమతులు తీసుకోకుండా జోరుగా సాగుతున్న కిట్టీపార్టీపై మంగళవారం అర్ధరాత్రి పేట్‌బషీరాబాద్ పోలీసులు,ఎక్సైజ్ విభాగం పోలీసులు మెరుపు దాడులు చేపట్టిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లిలోని ఎస్ఎన్ఆర్ గార్డెన్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా కిట్టీపార్టీ జరుగుతోందని వచ్చిన విశ్వసనీయ సమాచారం ప్రకారం దాడులు నిర్వహించామన్నారు. ఈ కిట్టీపార్టీలో చాలా మం ది పురుషులు పాల్గొని ఎలాంటి అనుమతులు తీసుకోకుండా లిక్కర్, ఆర్కెస్ట్రాతో పాటు అమ్మాయిలతో పాటలు పాడిస్తూ చిందులు వేస్తూ స్థానికులకు ఇబ్బంది కలిగించినట్లు తెలిసింది. ఈ దాడుల్లో ఆర్గనైజర్ పవన్, ఫంక్షన్‌హాల్ నిర్వాహకుడు సదానర్సింహారెడ్డితో పాటు ఆర్కెస్ట్రా నిర్వాహకులు ఐదుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కిట్టీపార్టీ నిర్వాహకులందరూ బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు.

మైనార్టీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

చార్మినార్, జనవరి 11 ప్రభాతవార్త : మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్‌లోధీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంజుమన్ జమాత్ జైపూరికి చెందిన పలువురు హోంశాఖ మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంఛార్జి సలావుద్దీన్‌లోధీ, షాదాబ్ లోహర్ అగ్వాన్,మోసిన్ లోహర్ అగ్వాన్,హాజీ రయిస్ లోహర్ అగ్వాన్,మహ్మద్ సిరాజ్ లోహర్ అగ్వాన్‌లు పాల్గొన్నారు.

అద్భుతంగా సాగిన సద్గురు త్యాగరాజస్వామి పంచరత్న కీర్తనల గానం

చిక్కడపల్లి, జనవరి 11 ప్రభాతవార్త: శ్రీగాయత్రి సంగీత కళాశాల నిర్వాహకులు పెమ్మరాజు కళ్యాణి, రంగనాథ్, మన్నెపల్లి గీతా సుబ్బారావు, చండూరు బలరామ్‌కుమార్, వి. అన్నపూర్ణ చంద్రశేఖర్, ముదిగొండ మాళిణి మహేష్ ఆధ్వర్యంలో సద్గురు త్యాగరాజస్వామి 176వ ఆరాధనోత్సవాలు అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ కార్యక్రమంలో వేదోక్తంగా సాగింది. డాక్టర్ చింతలపాటి శూలపాణి త్యాగరాజ వేషధారణతో కళాశాల బృందంతో కలిసి కళాశాల నుంచి దేవాలయం వరకు సంకీర్తన కావించారు. అనంతరం త్యాగరాజస్వామి పంచరత్న కీర్తనలను విద్యార్థినీ విద్యార్థులు కీర్తనలను గానం చేశారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JR CIVIL JUDGECUM IV AMM MEDCHAL-MALKAJGIRI DISTRICT-(UPPAL), AT: L.B NAGAR
O.S.NO. 1458 OF 2021 (Old)
O.S.NO. 2188 OF 2022 (New)

Between:
Smt. E. Mamatha & Another
D/o Late A. Adilaxmi, Age 33 Yrs, both are residence of H.No. 2-20-92/2, Chilkanagar, UppalMadal, Medchal-Malkajgiri (New) R.R Dist (old), Telangana. ...Petitioner

AND
1. The Tahasildar - Uppal
2. All Concerned -- Respondent

NOTICE

To,
All Concerned
Please take notice that, Plaintiffs herein have filed the above suit for Declaration to declare Plaintiffs No. 1& 2 as Legal Heirs of Late.Adhunuru.Adilaxmi w/o Late A.Mallesh . If anyone has any objections, make it convenient to appear on 03-02-2023 at 10:30 A.M before the above Hon'ble Court either in person or through your Advocates, failing which the matter will be decided as per Law.

SCHEDULE OF PROPERTY
All that the Part and Parcel of H.No. 2-20-92/2 towards Western-Southern Corner Part to the extent of 30 Sq.yds in Survey Nos. 52 and 3 Part, Situated at Chilkanagar, UppalVilg& Mdl, Uppal GHMC Circle Ranga Reddy Dist bounded by: NORTH : Part of H.No. 2-20-92/Belongs to Y.Malla Reddy, SOUTH : 25' Feet Road, EAST: Part of Plot No. 75, WEST: 20' Feet wide Road

(By order of the Court)
M/s KGB LAW SOLUTIONS
KONDRONPALLY.GIRI BABU
S. PRADEEP CHANDRA
ADVOCATES
O/o H.NO 3-10-20/79, R.T.C. Colony, Ramanthapur, Hyderabad. 500013.
Cell: 9063435330

అదనపు కట్నం కోసం అత్తింటి వారు వేధిస్తున్నారని పోలీసులకు మహిళ ఫిర్యాదు

బేగంపేట, జనవరి 11, ప్రభాతవార్త : అదనపు కట్నం తీసుకు రావాలంటూ అత్తింటి వారు పెట్టే వేధింపులు భరించలేని ఓ వివాహిత మహిళ బేగంపేట మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా తుకారం గేట్ కు చెందిన శ్రావణి భరత్‌నగర్‌కు చెందిన పాయావుల సాయికుమార్(26)లు ఇద్దరూ ప్రేమించుకున్నారు. వారిద్దరి వివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో 2019 మే నెల 25వ తేదీన ఆర్య సమాజ్ లో వివాహం చేసుకున్నారు. పెళ్లి అనంతరం సాయికుమార్ భార్యను తన తల్లిదండ్రులు ఉంటున్న ఇంటికి తీసుకొని వెళ్లాడు. ఒక సంవత్సరం ఆరు నెలల పాటు వీరిద్దరి కాపురం సజావుగానే సాగిపోయింది. వీరికి ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. ఆ తరువాత అక్రమ సంబంధాలు కొనసాగిస్తున్న భర్త భార్యను వేధించడం ప్రారంభించాడు. దీంతో పాటు నువ్వు ఎటువంటి కట్నం తీసుకు రాలేదని అత్తా మామలు, ఇతర కుటుంబసభ్యులు శ్రావణిని సూటిపోటి మాటలతో హింసిస్తుండేవారు. పుట్టింటి నుంచి కట్నం తీసుకు రావాలంటూ భర్త తరచూ తిట్టడం, కొట్టడం చేస్తూ ఆమెను చిత్ర హింసలు పెడుతుండేవాడు. దీంతో బాధితురాలు నెలకు రూ 15వేల చొప్పున 10 నెలల పాటు భర్తకు చెల్లించింది. అయినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పురాకపోగా అత్తింటి వారు కూడా శ్రావణిని వేధింపులకు గురిచేసారు. దీంతో బాధితురాలు తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో తనను బాగా చూసుకుంటానని, భర్త, అతని కుటుంబ సభ్యులు హామీ ఇవ్వడంతో బాధితురాలు రాజీ పడింది. ఆ తరువాత మళ్లీ భర్త,అత్తింటి వారు యధావిధిగా ఆమెను వేధింపులకు గురి చేస్తూనే ఉండటంతో తట్టుకోలేక బేగంపేట మహిళా పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

విజయపురి కాలనీలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

మెట్టుగూడ, జనవరి 11 ప్రభాతవార్త: మెట్టుగూడ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీలో కళ్యాణలక్ష్మి షాది ముభారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, స్థానిక కార్పొరేటర్ రాసూరి సునితతో కలిసి లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేష్ గౌడ్ (పెద్దన్న) ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. విజయపురి కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులతో పాటు నాయకులు కిరణ్‌కు మార్ గౌడ్, ఏఈర్. కృష్ణ, ఎ.ప్రకాష్, డా. గంగాధర్, ప్రొ. రాంచందర్, పోతరాజు మహేష్, సతీష్, శ్రీకాంత్, రాజేష్ గౌడ్, పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

సిఐ నాగేందర్ బాబు

కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ సిఐ నాగేందర్ బాబు

చార్మినార్, జనవరి 11 ప్రభాతవార్త : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేందర్ బాబు అన్నారు.స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలను ఆయన ఉత్సవ కమిటి అధ్యక్షుడు రాపర్తి రాకేష్‌తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ నాగేందర్ బాబు మాట్లాడుతూ యువత తప్పకుండ క్రీడలలో పాల్గొనాలని కోరారు.రెండు రోజుల పాటు కొనసాగనున్న క్రికెట్ పోటీలలో రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,బి.బాల్‌రెడ్డి,మూల శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్ యాదవ్,రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు జి.బాబూరావు,బండారి బాలక్రిష్ణ,మల్లేష్ ,వేణుగోపాల్,అరుణ్ యాదవ్,వై.గోపాల్ పలువురు పాల్గొన్నారు.

రేపు షెనాయ్ గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు : శ్రీగణేష్

కంటోన్మెంట్, జనవరి 11 ప్రభాతవార్త: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహిళలకు 13వ తారీఖు మారేడ్‌పల్లి మున్సిపల్ షెనాయ్ గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని కంటోన్మెంట్ ప్రముఖ నాయకుడు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బుధవారం ఆయన షెనాయ్ గ్రౌండ్‌ను పరిశీలించి ముగ్గుల పోటీలకు చదును చేయించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తామన్నారు.

బంజారాహిల్స్ జరిగిన ఫ్యాషన్ షలో పాల్గొన్న మోడల్స్

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
AT: RED HILLS, HYDERABAD
ABR CF No. 213 OF 2022
Between:
M/s. Pinninti Chit Fund (P) Ltd., ... Disputant
AND
Mohd. Akram & Others ... Opponents
To,
1. Mohd. Akram, S/o. Mohd. Jameel, Aged about 40 years, Occ. Business. R/o. H.No. 1-1-379/196, SRT-73, Gandhi Nagar, Hyderabad - 20
2. Mohd. Khurram, S/o. Mohd. Jameel, Aged about 45 years, Occ. Business. R/o. H.No. 1-1-379/196, SRT-73, Gandhi Nagar, Hyderabad - 20
3. Abdul Shakeel, S/o. Abdul Saleem, Aged about 45 years, Occ. Business, R/o. 1-1-18/TRT-61, Jawaharnagar Hyderabad - 500 020
4. Mohd. Naseeruddin, S/o. Md. Ameer Pasha, Aged about 41 years, Occ. Business, R/o. H.No. 7-3-455, Audiah Nagar, Ghasmandi, Secunderabad - 03
5. Syed Amjad Pasha, S/o. Late Syed Hussaini

యాప్ డౌన్‌లోడ్ పేరుతో మహిళ నగదు మాయం

బేగంపేట జనవరి 11 ప్రభాత వార్త : నూతన సంవత్సరం లో ఆన్‌లైన్ బిల్లు చెల్లింపులు త్వరిత గతిన అప్‌డేట్ చేయాలంటే ఓ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ మహిళకు సూచించిన ఓ ఆగంతకుడు ఆ మహిళను మోసం చేసి ఆమె ఖాతా నుంచి రూ 84,999 లు నగదును కాజేశాడు. బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. బేగంపేట ప్రకాశ్‌నగర్‌కు చెందిన స్వాతి సింగ్(39) సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తుంది. ఆమెకు మంగళవారం ఓ ఆగంతకుడు ఫోన్ చేసాడు. నూతన సంవత్సరం మొదట్లో ఆన్‌లైన్ చెలింపులు, సాధారణ బిల్లు చెల్లింపులు అప్‌డేట్ చేయాలంటే ఓ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పాడు. ఆ తరువాత రూ 10చెల్లింపు జరిపేందుకు ఓ లింక్ ను పంపాడు. నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపులు చేయాలని ఆమెకు సూచించాడు. డబ్బు చెల్లించిన తరువాత యూటీఆర్ సంఖ్య అప్‌డేట్ కోసం యాప్‌ను రిఫ్రెష్ చేయాలని సూచించాడు. ఆమె వెంటనే అలా చేయడంతో ఆమె ఖాతా నుంచి రూ 49,999లు ఒకసారి, రూ 35,000లు మరోసారి డబ్బులు గల్లంతయ్యాయి. దీంతో వెంటనే తనను మోసం చేసి ఆగంతకుడు తన ఖాతా నుంచిపై మొత్తాన్ని కాజేసినట్లు బాధితురాలు బేగంపేట పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోగి సహాయకులకు అన్నదానం

అన్నదానం చేస్తున్న టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు ముజీబ్ హుస్సేనీ

గన్‌ఫౌండ్రి, జనవరి 11 ప్రభాతవార్త: టిఎన్‌జిఓ యూనియన్, అసద్‌అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి వద్ద రోగులకు సహాయకులకు డాక్టర్, సేవ రత్న, టిఎన్‌జిఓ అధ్యక్షులు ఎస్.ఎం. ముజీబ్ హుస్సేనీ అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహకఅధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బి.శంకర్,క్యాన్సర్ఆసుపత్రి సిబ్బంది బి.శివకుమార్, చంద్రశేఖర్, పి.ఆర్.ఓ మహమ్మద్‌వహీద్ తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయాలను పిల్లలకు నేర్పించాలి

అడ్డగుట్ట, జనవరి 11 ప్రభాత వార్త: పండుగలు సాంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు నేర్పించాలని గ్రేటర్ మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి తెలిపారు. బుధవారం అడ్డ గుట్టలో నిర్వహించిన ముగ్గుల పోటీలను అమె తిలకించారు. మహిళలు ముగ్గులను రంగు రంగులతో వేసి పోటీపడ్డారు. ఈ పోటీల్లో పాల్గొన్న మహిళలను ఆమె అభినందించారు.

PUBLIC NOTICE

General Public Is Here by Inform That My Clients **Smt. Balika Kamble, W/o Late Ram Sri Rang Kamble** & 3 others, Aged about:48 years, Occ: Home maker, All R/o 1-4-190/47/B, Bhaskar Rao nagar colony. Near Lake view residency kamaan, Near Kapra Lake, Sainikpuri, Telangana-500094, filed **OS.No. 848 of 2022 before The Hon'ble Principal District Judge, Medchal-Malkajgiri Dist., at Malkajgiri,** claiming legal heir certificate as sole legal heirs to Late Ram Sri Rang Kamble, who died on 09-05-2021 at Supraja Hospital, New Nagole Hyderabad. Public Notice made by Hon'ble Court hereby invites claims or objections from heir or legal heirs or other claimants/ objectors to the issuance of Legal Heir certificate and interest of the deceased Late Ram Sri Rang Kamble S/o Late SV Kamble within a period of 15 (fifteen) days from the publication of this notice, with copies of such documents and other proofs in support of his/her the claims/objections for issuance of the Certificate. If no claims/ objections are received within the period prescribed above, the Hon'ble Court will issue the certificate after 15 days from the date of Advertisement.

M. Kanakadurga, LL.M,M.COM,MBA
Advocate
19-4, Niharika Nivas, Gautamnagar Road, Near Railgate, Malkaj-giri
Medchal-Malkajgiri, T.S-500047.
Cell: 9030484458
Email: durgaimpeccable@gmail.com

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC

నిట్ నెం.103/EE.14/GHMC/2022-23, తేది: 10.01.2023. పని పేరు: డివిజన్-14, KZ, GHMC వారి క్రింద వివిధ సివిల్ ఇంజనీరింగ్ పనులు, అంచనా విలువ: ECV (రూ.లక్షల్లో): 223.95, బిడ్‌ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది మరియు సమయము: 12.01.2023న మ.3.00 గం.లు, 20.01.2023న మ.3.00 గం.లు, అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నెం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-14, GHMC, 5వ అంతస్తు, ఆబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్సు, ఆబిడ్స్, హైదరాబాద్, సెల్ నెం.9989930428. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైటు www.tender.telangana.gov.in పై చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్-14, GHMC, హైదరాబాద్

DIPR.No.11266-PP/CL/Advt/1/2022-23, తేది: 11.01.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC

నోటిఫికేషను

No.101/EE/C14/GHMC/KZ/2022-23, తేది: 10.01.2023

GHMC యందు ప్రస్తుతమున్న (3291) మంది పర్మనెంట్ ఉద్యోగుల (1+5) కుటుంబ సభ్యులకు రూ.3.00 లక్షలకు మరియు రూ.1.00 కోటి బఫర్ లిమిట్ వర్తించే విధంగా గ్రూప్ మెడిక్లెయిమ్ ఇన్సూరెన్స్ పాలసీని ఒక సంవత్సరంపాటు కలుగజేయు విధంగా "కొటేషన్ కోసం అభ్యర్థనలు" ఆహ్వానింపబడుచున్నవి. టెండరు నోటిఫికేషను/బిడ్ పిలుపు తేది: 11.01.2023న ఉ.11.00 గం.లు, బిడ్ దాఖలుకు గడువు తేది మరియు సమయము: 19.01.2023న ఉ.11.00 గం.లు, ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టలు (tender.telangana.gov.in) ద్వారా, ప్రీ క్వాలిఫికేషన్ మరియు సాంకేతిక బిడ్‌లు తెరుచుట: 19.01.2023న ఉ.11.30 గం.లు. కావున, అర్హతగల ఇన్సూరెన్స్ కస్టడ్రియన్లు ప్యాకేజీ వివరములతో పాటుగా వారి కొటేషన్లను పైన తెలిపిన విధంగా దాఖలు చేయవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్-14, GHMC, ఖైరతాబాద్ జోన్, హైదరాబాద్

DIPR.No.11269-PP/CL/Advt/1/2022-23, తేది: 11.01.2023

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DIST. AT: HAYATH NAGAR
O.S. NO. 905 OF 2022

Between :
Thummalapally Vasantha Reddy ...**Plaintiff**

AND

All Concerned
The Sub-Registrar, Hayathnagar. ...**Defendants**

NOTICE

To,
All Concerned

Please take notice that the above mentioned case Plaintiff filed Suit for Declaration to declare the Plaintiff is the legal heirs and Successor of **Late Thummalapally Srikanth Reddy** and succeeded the suit schedule of property. The Hon'ble Court posted for summons on 24.01.2023. If any persons having any claims or objection, they may appear before the above mentioned Hon'ble Court on 24.01.2023 at 10.30 am either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY: Open plot bearing plot No. 76 (West Part), admeasuring 117Sq.yards and in Sy.No.169, 170 and 171 Situated at Bagh Hayath Nagar Village, Hayath Nagar Mandal, Ranga Reddy District bounded by: NORTH : Plot No's. 75. SOUTH : Neighbour Plot. EAST : Plot No.76 (East Part). WEST : 25ft. Wide Road.

//By Court Order//
Sd/- M/s. Mohd Gulam Hyder Muddam Venkatesham
Advocates
20-4-226/11, Motigalli, Hyderabad.
Cell No. 9640834569.

IN THE COURT OF THE HON'BLE PRL.II ADDL.SENIOR CIVIL JUDGE-Cum-II ADDL.ASSISTANT SESSION JUDGE, R.R.DISTRICT : AT L.B NAGAR
O.S.No. 669 of 2022

Between :
1. Pynoori Bhagya Laxmi, W/o. Late Pynoori Ramanuja Chary, Aged about 65 years, Occ: Housewife, R/o.19-45/3. V V Nagar Bus stop, Dilsukhnagar, Hyderabad.
